హోటల్ మేనేజ్‌మెంట్ డిగ్రీ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ డిగ్రీ కోర్సుల (బీహెచ్ ఎంసీటీ, బీసీటీసీఏ) రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీఈ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) మొదటి, మూడు, అయిదు, ఏడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు

బొల్లారం, జనవరి 27: బోయిన్‌పల్లిలోని ఓ ప్రైవేటు దవాఖానలో కడుపు నొప్పి సమస్యతో మధుసూదన్‌గౌడ్ (54) ఈనెల 24న దవాఖానలో చేరాడు. మరుసటి రోజు ఉదయం మరణించాడని వైద్యులు తెలపడంతో భార్య మాధురి, కుటుంబ సభ్యులు బోరునవిలపించారు. అయితే వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని బంధువులతో కలిసి మృతదేహంతో దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ అధికారులు సోమవారం దవాఖానలో తనిఖీలు నిర్వహించి సంబంధిత వైద్యులను విచారించారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

● సనతర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

వాలీబాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడ్‌పల్లి, జనవరి 27: విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని ఆదయ్యనగర్ క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. బాలికల విభాగంలో మొదటి బహుమతిని ఆదయ్యనగర్ వాలీబాల్ టీం, ద్వితీయ బహుమతి కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయ టీంకు, తృతీయ బహుమతి అల్వాల్‌లోని లయోలా కాలేజీ టీంకు బహుమతులను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు రోజులో కొంత సమయం కేటాయించాలని ఆయన సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వలన మానసికంగా, శారీరకంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడల్లో నిరంతరం కృషి చేయడం ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రాణించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే తల్లిదండ్రులకు గౌరవం, గుర్తింపు తీసుకొచ్చిన వారవుతారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని తమ ప్రతిభను చాటాలని అన్నారు. పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దినేష్, ఆనంద్, విజయానంద్, అఖిలేష్, నాయకులు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావును పరామర్శించిన పలువురు

ఎమ్మెల్యే పద్మారావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌషిక్‌రెడ్డి

సికింద్రాబాద్, జనవరి 27: ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌ను సోమవారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న రాజేశ్‌గౌడ్

పరామర్శించిన రాజేశ్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ: మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్‌గౌడ్ (తెలంగాణ పెద్దన్న) దంపతులు సోమవారం పరామర్శించారు. ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థతకు గురై, చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న పద్మారావుతో మాట్లాడి ఆయన ఆరోగ్య, యోగక్షేమాలను కనుక్కున్నారు.

ఆత్మ రక్షణకు తైక్వాండో ఎంతో దోహదం



విజేతలకు సన్మానిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, జనవరి 27: ఆత్మ రక్షణకు తైక్వాండో లాంటి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయమని మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని నైబర్‌హుడ్ కాలనీ అధ్యక్షుడు సిరిగిరి కిరణ్ ఆధ్వర్యంలో కమ్యూటీహాల్లో తైక్వాండో జాతీయ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన వారిని సన్మానించారు.ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి విజేతలు నిలయ, ప్రవీన్, సాయి, ప్రీతమ్, హర్షిత్, రుద్రాంశ్‌ను సన్మానించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని అన్నారు. కాలనీ ఉపాధ్యాయుడు వైశాలి, కేశరెడ్డి, శ్రీశైలం, లింగారెడ్డి, తైక్వాండో కోచ్ సుబ్రహ్మణ్యం, నాయకులు రేషం మల్లేశ్, సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం

శ్రీనివాస్‌నగర్‌లో అధికారులతో కలిసి తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జనవరి 27: ప్రజా సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ మెథడిస్ట్ చర్చి దగ్గర వాటర్ వర్క్స్‌లైన్ పనులను అధికారులతో కలిసి సోమవారం కార్పొరేటర్ హేమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.15 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డీజీఎం విద్యాసాగర్, మేనేజర్ నవ్య, బీఆర్ఎస్ నేతలు శైలేందర్, జాకీర్, కృష్ణ, కరీంలాలా, లక్ష్మి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా నిలుస్తాం

బన్సీలాల్‌పేట్, జనవరి 27: వీధి వ్యాపారుల కోసం ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయాలని తాము పోరాటం చేస్తున్నామని జీహెచ్ఎంసీ టౌన్ లెవెల్ వెండర్స్ కమిటీ ప్రతినిధి జేమ్స్‌జాన్ అన్నారు. రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకుంటున్న తమ పట్ల ట్రాఫిక్ పోలీసులు, బల్దియా అధికారులు విచక్షణా రహితంగా వ్యవహరిస్తున్నారని, తమ పోరాటానికి మద్దతు తెలపాలని ఆయన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. జంట నగరాల్లో లక్షా అరవై వేల మంది వీధి వ్యాపారాలపై జీవిస్తున్నారని తెలిపారు. వారి హక్కుల పరిరక్షణ కోసం తాము అండగా నిలుస్తామని పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. వారి సమస్యలపై త్వరలో డీజీపీ జితేందర్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి న్యాయం జరిగేలా సహకరిస్తామని అన్నారు. జిల్లా సాధన సమితి నాయకులు బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, అశోక్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశన్‌రాజు, ఏసూరి మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, పుష్పంత్‌రెడ్డి, ముక్క శ్రీను, మల్లేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వీధి వ్యాపారుల సంఘం నాయకుడు జేమ్స్ జాన్

ఆపదలో కార్యకర్తలకు అండగా ఉంటాం

చిక్కడపల్లి, జనవరి 27: ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ యువ నేత ముఠా జయసింహ అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆరుర్ మల్లేశ్ ఆనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ముఠా జయసింహ గాంధీనగర్ డివిజన్ వాల్మీకి నగర్‌లోని మల్లేశ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నాయకులు పాశం రవి, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, రవిశంకర్‌గుప్తా పాల్గొన్నారు.

'గర్ల్స్ ఆన్ వీల్స్'

అమీర్‌పేట్, జనవరి 27: దాతల చేయూతతో మోడల్‌కాలనీలోని మానవ సేవా చారిటబుల్ ట్రస్ట్ సనత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రతిభావంతులైన అయిదు మంది విద్యార్థినులకు 'గర్ల్స్ ఆన్ వీల్స్' పేరుతో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమం ద్వారా సైకిళ్లు పంపిణీ చేశారు. మోడల్‌కీఆలనీ పార్కులో జరిగిన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు, ట్రస్ట్ ప్రతినిధులు, దండా బుచ్చిబాబు, జేఎస్‌టి శాయి, శశికాంత్, కాలనీ ప్రతినిధులు కేఎస్ రావు, అమ్ములు, విద్యుత శాఖ మెట్రోజోన్ మాజీ పీఎంకే గాంధీ తదితరులు పాల్గొన్నారు.

'డిజిటల్ మార్కెటింగ్'పై ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

శిక్షణ ప్రారంభానికి హాజరైన అతిథులతో నిర్వాహకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 27: ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ)లో 'డిజిటల్ మార్కెటింగ్'పై ఉచిత ఐదు రోజుల శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ ప్రారంభోత్సవానికి హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఈ శిక్షణ ద్వారా వివిధ డిజిటల్ వేదికలపై ప్రాక్టికల్ నైపుణ్యాలను అలవర్చడంతో పాటు వారి ఉద్యోగావకాశాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు.

ఏడీఎన్ఎం సొసైటీ నూతన కార్యవర్గం



కాలనీ ప్రతినిధులతో సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు

అమీర్‌పేట్, జనవరి 27: అల్లాదీన్ దోస్త్ నూర్ మహ్మద్ వెల్ఫేర్ సొసైటీకి (డీఎన్ఎం కాలనీ) మొదటి సారి జరుగుతున్న ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి. సొసైటీకి ఫిబ్రవరి 2న ఎన్నికలు జరగాల్సి ఉండగా, 27వ తేదీ సోమవారం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించారు. అయితే 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కూడా ఇతరులెవరూ నామినేషన్లు వేయకపోవడంతో అప్పటికే పోటీలో నిలిచిన మహ్మద్ మాజిద్‌ను అధ్యక్షుడిగా ఎన్నికల కమిటీ ప్రకటించింది. కాలనీ సొసైటీకి మొదటి అధ్యక్షుడిగా గుర్తింపు పొందిన మహ్మద్ మాజిద్ (అడ్డు)ను పలువురు కాలనీ ప్రతినిధులు అభినందించారు. ప్రధాన కార్యదర్శిగా మీర్జా జమీర్ బేగ్ (జమ్లు), ఉపాధ్యక్షుడిగా మహ్మద్ హాషమ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మూడేండ్ల పాటు కొనసాగనున్న కార్యవర్గ ప్రతినిధులు వివాదాలకు అతీతంగా కాలనీ సంక్షేమానికి, అభివృద్ధికి పని చేస్తారని, త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని నూతన అధ్యక్షుడు తెలిపారు. ఎన్నికలను సొసైటీ తరపున సయ్యద్ ఇషాఖ్, జబేర్ బిన్ ముబారక్, కాలనీ ప్రముఖులు మీర్జా ఖలీల్‌బేగ్, మహ్మద్ రియాజుద్దీన్, మీర్జా సాలార్ పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 27: సైఫాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ వినోద్‌కుమార్ తెలిపారు. ఇందిరాపార్క్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంబేద్కర్‌నగర్, అశోక్‌నగర్ సబ్ రిజిస్ట్రార్, ఈశ్వర్‌లక్ష్మి హాస్పిటల్ లైన్, బీమా మైదాన్, వాంబే, ఎల్ఐసీ కాలనీల్లో విద్యుత్ నిలిపివేస్తారు. జవహర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వివి ధ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. గాంధీనగర్, జగదాంబ నర్సింగ్ హోం, జవహర్‌నగర్, హెరిటేజ్ సూపర్ మార్కెట్ ప్రాంతాల్లో నిలిపివేస్తారు. ఇందిరాపార్క్ సబ్‌స్టేషన్ పరిధిలో మారియేట్ హోటల్ ముందు ప్రాంతం, కవాడిగూడ పెట్రోల్ పంప్, హనుమాన్ దేవాలయ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ నిలిపివేస్తారని అధికారులు తెలిపారు.

లష్కర్ ప్రాంతాల్లో

బేగంపేట్, జనవరి 27: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (మంగళవారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ తెలిపారు. మోండా మార్కెట్, క్లాక్‌టవర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గురుద్వార ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గాంధీనగర్ పీఎస్, ఓల్డ్‌బోయిగూడ గార్డెన్ ఏరియా, ప్రభుత్వ పాఠశాల ఏరియా, రైల్ కళారంగ్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేస్తారు. అలాగే ఎస్పీ నటరాజ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు మార్గదర్శి చిట్ ఫండ్స్, ఆంధ్రాబ్యాంక్ ఏటీఎం, సీఎంఆర్ టెక్స్‌టైల్స్, చెన్నై షాపింగ్ మాల్ ఏరియా ప్రాంతాల్లో అంతరాయం ఉంటుంది. సంగీత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బసేరా హోటల్ ఏరియా, సెయింట్ మేరీస్ చర్చి, ఐబీపీ పెట్రోల్ బంక్ ఏరియా, సౌత్ ఇండియన్ చర్చి ఏరియా మాదవ ఆసుపత్రి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. వీటితో పాటు సెయింట్ మేరీస్ ఫీడర్ పరిధిలో కూడా మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు అధికారులు తెలిపారు.

మహిళా సాధికారతే దేశ సాధికారతకు ఏకైక మార్గం

సమావేశంలో మాట్లాడుతున్న దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ, విష్ణుప్రియ, డాక్టర్ సిద్ధోజిరావు, పీఎస్ఎన్ మూర్తి

చిక్కడపల్లి, జనవరి 27: మహిళా సాధికారతే.. దేశ సాధికారతకు ఏకైక మార్గమని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలలో 'మహిళా సాధికారతే-దేశ సాధికారత' అంశంపై గెడ్డం ఝాన్సీ అధ్యక్షతన సోమవారం సభ జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్వైజర్ పీఎస్ఎన్ మూర్తి, అంబేద్కర్ విద్యాలయ డైరెక్టర్ విష్ణుప్రియ, ఆఫీసర్స్ ఫోరం కన్వీనర్ సిద్ధోజిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గెడ్డం ఝాన్సీ ప్రసంగిస్తూ మహిళా సాధికారతకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ నేటి యువతరం హేతుబద్ధంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చేయిచేయి కలిపి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. డైరెక్టర్ విష్ణుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగంతో పాటు తమ విద్యను అభ్యసించాలని అన్నారు. సిద్ధోజిరావు మాట్లాడుతూ విద్యను కసితో చదివి, అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అప్పలయ్య, విజయంద్రకుమార్, కృష్ణకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి నిధులివ్వండి

జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జనవరి 27: గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు కోరారు. సోమవారం ఎస్ఆర్టీ జవహర్‌నగర్ వ్యాయామశాల, ఆట స్థలం, కల్యాణ మండప పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ కలిశారు. ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు శుభాకార్యాలు జరుపుకోవడానికి భారంగా మారిందన్నారు. హాల్లో సౌకర్యాలు లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్, కమిటీ అధ్యక్షుడు నర్మెట్ట మల్లేష్, సభ్యులు మహేందర్, కృష్ణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

చిక్కడపల్లి, జనవరి 27: కార్మికులకు ఇచ్చిన హామీలు తప్పకుండా పరిష్కరిస్తామని వీఎస్టీ వర్క్‌ర్స్ యూనియన్ అధ్యక్షుడు జి.సంజీవ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో యూనియన్ అధ్యక్షుడిగా విజయం సాధించిన సందర్భంగా సోమవారం బాగ్‌లింగంపల్లి యూనియన్ కార్యాలయంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుగు సాగుతామని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కంపెనీకి వెళ్లడానికి కార్మికులకు ఏసీ బస్సు సదుపాయం కల్పిస్తామని అన్నారు. మంచి వేతన ఒప్పదం, కొత్తగా ఉద్యోగ నియమకాల్లో రిటైడ్ ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రాజు, శ్రీనివాస్‌యాదవ్, ఎల్‌డీ పాల్, నగేశ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ కార్యాచరణ గొప్పది

బేగంపేట్ జనవరి 27: భూమి పర్యావరణ పునరుద్ధరణకు ప్రాధాన్యతనిస్తూ సరస్సు చుట్టుపక్కల శుభ్రపరిచే కార్యాక్రమాన్ని ఏటూ జెడ్ సేవ్ ది ఎర్త్(ఏఎస్ఈజెడ్) విశ్వవిద్యాలయ విద్యార్థులు సంజీవయ్య పార్కు వద్ద శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పార్కు సమీపంలోని సాగర్ పరిసరాలను శుభ్రం చేశారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు చేపట్టిన పరిశుభ్రత పర్యావరణ కార్యాచరణ చాలా గొప్పదని అన్నారు. కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు, జర్నలిస్ట్ యువత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జితేందర్‌రావు, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, జేఎన్టీయూ వైస్‌చాన్సలర్ వి.బాలకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాభివృద్ధికి కృషి

కవాడిగూడ, జనవరి 27: గ్రామీణ క్రికెట్ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సొట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు. రూరల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో సోమవారం అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. కొత్తగా క్రీడా అకాడమీలు, స్పోర్ట్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో 50 ఎకరాలు, మండల స్థాయిలో 5 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెలే రాజేందర్‌రెడ్డి, సొట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి, పాలమూరు వర్సిటీ వీసీ లక్ష్మికాంత్‌రాథోడ్, ప్రొఫెసర్ రాజేష్‌కుమార్, రాఘవరెడ్డి, సోమేశ్వరరావు, బి.లక్ష్మయ్య, ఆర్గనైజర్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది

బొల్లారం, జనవరి 27: ఢిల్లీలో ఎర్రకోట వేదికగా జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్నందుకు బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రసార భారతి ఆహ్వాన లేఖతో ఢిల్లీకి బయలుదేదారు. ఎర్రకోటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో టీఎన్ శ్రీనివాస్ సతీమణితో కలిసి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీరాజ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఎంపికైన 140 మంది సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బొల్లారం, జనవరి 27: బొల్లారం జనప్రియ టవర్స్‌లో లేయర్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్, బీపీ, షుగర్, వివిధ రోగాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సుధీర్‌రెడ్డి, పూజరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రెసిడెంట్ గురుదత్తనాయర్, అమరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, కిరణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం

బొల్లారం, జనవరి 27: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే శ్రీగణేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఆనంద్‌బాబు, వైస్‌చైర్మన్‌గా డీబీ దేవేందర్, డైరెక్టర్లుగా అంకాల సాయి, శరత్, దోమల సంతోష్ కుమార్, సంతూ జూలియస్, సీఎం రామన్, బి.కృష్ణారెడ్డి, కాసారం దుర్గే